సీ॥ శ్రీహరిభక్తులూసకల పండిత కవి
జనులారవినుడి నే జేయుమనవి
సకలబుధజనులార స్వామి కంకితముగా
శతకంబుబూనితీ కుతుకమలర
పరికింపశతకంబు భక్తిపింఢోత్పత్తి
కలియుగనటన యూ కవినివ్రాసి
తిరుపతిగిరిమీాది స్వామిద్రవ్యముచేత
శతకమచ్చొయనూహితవుమీార
గీ॥ గాన యింగులలోపముల్ గనగజాల
సుతునిరీతిగ కృపజూచి కృతినియందు
తప్పులెల్లను కడద్రోసి వొప్పుగాను
భావమునదలతు రనిమిమ్ము ప్రస్తుతింతూ.

కందార్థము.

తెలి[illegible]పెద్దలుపిన్నలు
తెలి[illegible]ని వ్రాతు్రితినియందు తిలకించియుయూ
గ[illegible]క్షమింపగ
[illegible]దండములోనర్తూ భక్తితో నేనూ। లోభముఃలానూ
నే[illegible]కున్నాను । పలువిధములా వేడుచున్నానూ వలపు
నాట్య[illegible]గాదూ యిలజనులకునెల్లా తోలుకారీ బోలీన
తత్వముజెప్పేదా భక్తితో నేనూ లోపములానూ నేరా
కున్నానూ పలువిధమూలా వేడూచున్నానూ.

కందార్థము.

తిరుపతి పుణ్యక్షేత్రము
నరుగుచు నీ శతకమ్ము నొత్తించుటకై
సరగున ద్రవ్యసహాయము
సరసుండగు వీరయాఖ్య చౌదారీజేసెఁ । కాగితమూ
లా కొరతాలుదీర్చెఁ। చదువరులా కనుమతివనాగూర్చెఁ
విరివిగ బోడెపూడీవీరయ్యాచౌదారీ కొరమూలొసగిబ్రోచు
హరిశతకమునునచ్చూ। చౌదారిజేసెఁ కాగితమూలా కొ
రతాలుదీర్చెఁ। చదువరులకనుమతిగూర్చెఁ॥

—♦కందార్థము♦—

శ్రీరఘు రామ రామయని
సారెకుమతిదలచి నేను సన్నుతి జేశీ
శ్రీ రామరామ శతకము
శ్రీ రాముల కంకితముగా జెప్పెదవినుడీ॥
మీరరయా కాభక్తినిగనుడీ। సరసముతో డా[illegible]నుడు।
ధరయాశౌలనూవిడచీ దురవస్తాలనుబాశీ సరగ[illegible]ముహ
పరమూజేరా మార్గముయిదియే॥ జెప్పేదవినుడి॥ మీరరయా
కాభ క్తినిగనుడీ సరసముతోడాము క్తిగకొనుడీ॥



(నారాయణ శతకవర్ణమట్టు)

శ్రీ రామ రామ శతకము.

(పాట)

1 శ్రీరామ రామ రామా మముబ్రోవు శృంగారసుగుణధామా।
కోరివేడుచునుంటిమీమమ్మేలుకొనుము శ్రీరామరామా॥ శ్రీ
2 యిష్టదేవతలనెల్లా మదినమ్మినిష్టతో ధ్యాన్నించియూ
స్పష్టముగ నీశతకమూ జెప్పెదానిష్టతో రామరామా॥ శ్రీ॥
3 ముందుగా విఘ్నేశునీ భారతిని మోదమలరా వేడియూ
అందముగ నీశతకమూ జెప్పెదా యాలింపు రామరామా॥ శ్రీ
4 లోకమంతయు చూడగా నీమాయలోనె మెలగుచునుండగా
నాకికాదిక్కెవ్వరూ నిన్నె నెరనమ్మితిని రామరామా॥ శ్రీ
5 యీజన్మవృత్తాంతమూ దెల్పెదా విశదముగ యాలింపుమూ
నాజన్మతరియింపగా దయజూచినన్నేలు రామరామా॥ శ్రీ
6 సతిపతులుగూడినపుడూ శుక్లంబు ఋతువైన కమలమందూ
అతిశోణితమునగలసీ యీజన్మమాయ శ్రీరామరామా। శ్రీ
7 మొదటిమాసమునందునా సుదతికీముట్టుదప్పిన వెనుకనూ
పదిలముగు స్తానమూనూగానకా పారాడె రామరామా॥ శ్రీ
8 రెండు నెలలైనపిదపా నిన్నెపుడు అండబాయక వేడుచూ
దండిగాగర్భమందూ దిరుగుచూనుండె శ్రీరామరామా శ్రీ
9 పరగమూడూనెలలకూ నదిగట్టిపడి మూలస్తానమందూ
మురికిగర్భముయందు నాతావుండెముద్దగా రామరామా॥ శ్రీ

10 నాల్గునెలలైనవెనుక మరివేగనవసూత్రములు గల్గియూ
మేలగూనైదొనెలకూ కరపాదములు గల్గెరామరామా॥ శ్రీ
11 ఆరునెలలైనవెనుక నాళ్ళనూ అన్నిపూర్ణంబులయ్యా
కోరనీమహిమచేతా జీవుండు జేరెశ్రీరామరామా॥ శ్రీ
12 యేడునెలలైనపిదప మరియంతవృద్ధిపొందియు పిండమూ
చూడశ్రీగర్భమందూ కదలాడుచుండె శ్రీరామరామా॥ శ్రీ
13 అష్టమాసముయందునా జీవుడీనిష్టదెలశియు మూల్గుచూ
కష్టపూజన్మమేలా నాపూర్వఖర్మయనె రామరామా॥ శ్రీ
14 అంతనవమాసమూలూ సంపూర్ణమాయెజీవునకప్పుడూ
చింతగల్గియుమనము నా నినువేడుచుండె శ్రీరామరామా॥ శ్రీ
15 యీచీకటికోనలో యికనేను యెటులత్రొళ్లుదుననుచూ
వాశిగానినువేడుచూ నపుడుబయలొందె శ్రీరామరామా॥ శ్రీ
16 మహిమంత్రసానియపుడూ కలిసీళ్లుమొగమందుచల్లగానే
బ్రహ్మజ్ఞానమువిడిచియూ కలిమాయకమ్మినదిరామరామా॥
17 మాయమంత్రసానియూవనితలూపాయకా బొడ్డుగోశీ
పోయరేసీళనుచును జోలలూపాడిరీరామరామా॥
18 పుత్రచిన్నెలుబడుచునూ యప్పుడాధాత్రినీ తలిదండ్రులూ
పుత్రునెత్తుకముద్దులూబెట్టికి ప్రేమచే రామరామా॥ శ్రీ
19 యిదియంతనిమాయయేచూడగా నిదియంతనీమహిమయే
పదిలమగుధరకెల్లనూ సర్వాధిపతివయ్యరామరామా॥ శ్రీ
20 కలియుగంబునకిట్టులా బూటకముగాపించియీరీతిగా
చాలసుఖదుఃఖములలో మున్గునటుజేసితివిరామరామా॥ శ్రీ

21 నీమహిమ దెలియలేకా పామరులు నీసరణిగానరాకా
నీనామమును నుడువకా చెడెదరూ నిక్కముగ రామరామా॥
22 కుక్కనక్కలయందునా నేనుబహుపిక్కు జీవులయందునా
నిక్కముగ పుట్టిగిట్టిపిట్టవలెజిక్కితిని రామరామా॥ శ్రీ
23 యేసమయముందైనన్నా నిను వేడ తోచదాయను మనసుకూ
నాశగలసంసారమూ తీరదొకనిమిషంబు రామరామా॥ శ్రీ
24 పుట్టినప్పుడెనిన్ను నూ బహుగాను పూజజేయుదమన్ననూ
గట్టిగాకలిమాయచే నేనిన్నుగానక రామరామా॥ శ్రీ
25 మరికొన్ని దినములకునూ నీనామస్మరణ జేయుదమన్ననూ
పరగనజ్ఞానమనెడీ చీకటిలో పడియుంటి రామరామా॥ శ్రీ
26 బాల్యకాలమునందునా నీనామభజన జేయుదమన్ననూ
బాలురతో నాటలాడా నామనసు పరుగులిడె రామరామా॥ శ్రీ
27 ప్రేమచే ప్రాయమందూ నీమంత్రపఠన జేయుదమన్ననూ
కామాంధకారమనేటీ చీకటీకమ్మినది రామరామా॥ శ్రీ
28 పాటమాప్రాయంబునా నినునమ్మి వాశిగను గొలుతమన్నా
సూటిగాయవ్వనంబు స్త్రీలపైనాటినది రామరామా॥ శ్రీ
29 మేలగూనీపాదముల్ జనువుచూమదినిన్నుగొలుతమన్నా
స్త్రీలతో రతులదేలా మనసుభ్రమజెందినది రామరామా॥ శ్రీ
30 మరికొన్ని దినములకునూ నీసేవమక్కువతో జేతమన్నా
మురిపములో సతిగూడియూనినుమదీమరచితిని రామరామా॥
31 అంతటానైన నిన్నూమదినమ్మి యాత్మలోగొలుతమన్నా
సంతులేదనిమనమునా యొక్కింతచింతాయె రామరామా॥ శ్రీ

32 సంతుగల్గిన వెనుకనూ నినునమ్మి చాలగాగొలుతమన్నా
సతిసుతులపోషణంబూ జేసేటిశ్రమగలె రామరామా॥ శ్రీ

33 ధనధాన్యములు లేవనీ దిగులొందిధాత్రినీపాటుబడుచూ
మనమరలనినువేడనూ కొన్నాళ్లుమరచితిని రామరామా॥ శ్రీ

34 భూజీవంబునాకూ యుంకానుపూర్తిగాలేదనుచునూ
యీరాజన్మతృప్తిలేకాకొన్నాళ్లుయుంటె శ్రీరామరామా॥ శ్రీ

35 పాడిపంటలు లేవని బహుగాను పశువులూలేవనుచునూ
మెండైనదుఃఖమందూకొన్నాళ్ళు మునిగితిని రామరామా॥ శ్రీ

36 యివియన్ని సమకూరగా మరియికా వీనిపోషణయెట్లనీ
నవిరళంబగుమనసుకూ ఖేదంబునాటినది రామరామా॥ శ్రీ

37 పశువులకు మేతయనుచూమరిచూడశిశువులకుయన్నమనుచూ
యిసుకుజెందియుప్రాణమూనినుమరచియుంటి శ్రీరామరామా॥ శ్రీ

38 ధనముగల్గిన వెనుకనూ మరిదానిదాచుటాయెట్లనుచునూ
మనమునాభయముగలిగీ కొన్నాళ్ళు మెలగితిని రామరామా॥

39 సంసారమనెడినదిలో మునిగినేచాలశ్రమలను జెందుచూ
లేశమైననుతడవికా నినువేడలేదు శ్రీరామరామా॥ శ్రీ

40 పగటివేళలయందునా నినువేడపనిపాటలును తీరవూ
అగణితంబగురాత్రియూ శయనించుటాయె శ్రీరామరామా॥

41 నాపాదములుజేసినా పాపంబునదలకును రానివ్వదూ
నీపాదభక్తియొసగీ నన్నేలునిక్కముగ రామరామా॥ శ్రీ

42 నామనసుజేసినట్టీ పాపంబునీభక్తినిలుపనివ్వదూ
ప్రేమచేగొనియాడనూఅనుకూలపడదాయె రామరామా॥ శ్రీ

43 నానోరు జేసినట్టి పాపంబు నీస్మరణ జేయనివదూ
నానోటికిల్బిషంబూ నెడపాపినన్నేలు రామరామా॥ (శ్రీ)

44 నాచేతులును జేసినా పాపంబు నీపూజ జేయనివదూ
నీచుండననుచునన్నూ దూరముగ నెంచకుము రామరామా॥

45 నాకన్నులును జేసినా పాపంబు నీరూపుజూడనివ్వదూ
నాకికాదిక్కెవ్వరూ దయజూచి నన్నేలు రామరామా॥ (శ్రీ

46 నాకర్ణములు జేసినా పాపంబు నీకథలువిననివ్వదూ
నీకంటెముఖ్యమెరుగా బ్రోవుమూ నిక్కముగ రామరామా॥ (శ్రీ)

47 నాశిరసు జేసినట్టి పాపంబు నీకు మ్రొక్కనివ్వదూ
దోసిలొగ్గియుంటినీ బ్రోవుమిక దయజూచి రామరామా॥ (శ్రీ)

48 వేగిలేచినది మొదలూ సంసారసాగరంబున నీదుచూ
బాగుగానీస్మరణయూ జేయలేదు భక్తితో రామరామా॥ (శ్రీ

49 చూడ రుణసంబంధమూ యివియన్ని సుతహితాసతిపశువులూ
నేడుయీరుణముతీరాగా నెమృతినొందు (శ్రీ) రామరామా॥ శ్రీ)

50 ధనధాన్యములునన్నియూ నశ్వాశ్వితంబులూ పరిచూడగా
ఘనమగూ సుకృతంబూ నొక్కటేగాచు (శ్రీ) రామరామా॥ శ్రీ)

51 అర్థమెంతయునున్ననూ తనగృహమందె హాటణంబున్ననూ
వ్యర్థముగ వెళ్లవలయూ తదనాంతరంబు 'మూ॥

52 బంధుమిత్రులునందరూ స్మశానభూమి దనుక నెవత్తురూ
పొందుగా తనతో నెవరూ యిహపరముపోరు (శ్రీ) రామరామా

53 యమభటులువచ్చి వేగా తీసుకొని వెళ్లేసమయమందూ
యేమి జెప్పెదవనుచునూ యేడ్తురూ యల్లరును రామరామా॥

54 కాలయముడొచ్చి వేగా పాశముల ఘనముగా నేయు వేళ్ళా
గోలగా యేడ్చినా నూమరణంబు ఖాయంబు రామ రామా॥ శ్రీ

55 యిల్లువాకిలి యెవరిదోమరి చూడ యిల్లాలు యెవ్వరోనూ
పిల్లలూ యెవ్వరిదియూ కలియుగా బూటకము రామ రామా॥ శ్రీ

56 పరికింపనివియన్నియూ వృళ్ళక్కె పాపపుణ్యములు రెండే
సరగు నాతనతో పాటూ యిహపరము జేరు శ్రీ రామ రామా॥ శ్రీ

57 గాననివియన్ని విడచీ యిక నిన్ను పూనికతో ధ్యానించెదా
మనమలర బ్రోవుమిక నూ నమ్మితిని మాధవా రామ రామా॥ శ్రీ

58 అన్నింటి పైయూశయూ విడచీ నే నిన్ను మనమున నమ్మియూ
సన్నుతీ జేయుచుంటి నన్నేలు సరగునా రామ రామా॥ శ్రీ

59 కంటికి నిదుర మానీ మరి చూడ వంటికి నిసుఖము లేకా
యింటి పైయూశ విడచీ నిను వేడుచుంటి శ్రీ రామ రామా॥ శ్రీ

60 తెలిసి తెలియక నెన్ని యోకిల్బిషంబుల జేసియున్నాడనూ
చల మేల ఘోరమైనా దురితముల చెండు శ్రీ రామ రామా॥ శ్రీ

61 మాతృపూజయు సేయకా నే బహుమదముచే దూషించితీ
ధాత్రి నా నేరములనూ మన్నించి దరిజేర్చు రామ రామా॥ శ్రీ

62 జనకాజ్ఞ మీరి నేనూ బహుగాను చరియించియున్నాడనూ
ఘనముగూ నా నేరముల్ నెంచకా కడితేర్చు రామ రామా॥ శ్రీ

63 గురుపూజలను సేయకా మహాత్ములా గురినేను దెలియలేకా
పరిహాసించితి వారినీ దయజూచి పాలించు రామ రామా॥ శ్రీ

64 దైవంబులనక నేనూ పెక్కు దుర్భాషలాడినానూ
దేవ నీ వాడనికనూ దయజూడు దీనుఁడ రామ రామా॥ శ్రీ

65 పరులదూషించినానూ నేనుబహుపాపములజేసినానూ
గురునిందజేసినానూ దీనుడనుకరుణించు రామరామా॥ శ్రీ
66 చాడీలుగాశినానూ నేబహూసజ్జనులదిట్టినానూ
కూడితినిపరసతులనూ దురితములగూల్చుశ్రీరామరామా॥ శ్రీ
67 యందరెన్నియుజెప్పినా వినక నేమందమతినైతిరుగుచూ
ముందుత్రోవనుగానకాయిట్లులైతి మూర్ఖుడను రామరామా॥
68 మరిచూడ వేగిలేచీ నేనాడుమాటలన్నియుబొంకులూ
సరగునాపరులపైనా జెప్పితినిచాడీలు రామరామా॥ శ్రీ
69 వావివరుసలులేకనూ బహువారకాంతల గూడితీ
భావముననా నేరముల్ దలుపంగ పాటగున రామరామా॥ శ్రీ
70 నీచకార్యములుజేసీ నేలోకనిందెలనుబొందితుదకూ
గాచితినినీసరణికైయిక నైన కడతేర్చు రామరామా॥ శ్రీ
71 యొందుకీసంసారమూ నీపూజలందిసేయనిమోహమూ
యిందునాకికయవ్వకూనీ వెగతి యన్నిటికి రామరామా॥ శ్రీ
72 యెన్నిలోపములున్ననూ నాయందునెంచక నవియన్నియూ
మన్నించిబ్రోవుమికనూ దీనుడను మాయయ్య రామరామా॥
73 యంతవేడుచునున్ననూ నాపైనిసుంతైనదయరాదుగా
పాతమేలనునాపయీ నీపాదభక్తుడను రామరామా॥ శ్రీ
74 జగమెల్లనీమహిమచే సర్వంబునెగడుచునున్నదనుచూ
అగణితంబగు యశమునూవినియుంటిఆశ్రితుడ రామరామా॥
75 పిలచినాపలుకవేలా మరినీవుతలపులాకందవేలా
కలకాలమునుభక్తులాపైయింతకఠినమా రామరామా॥ శ్రీ

76 వర్ణింపనీరూపునూ వ్యాసకులవాల్మీక మౌనిగానూ
స్మరణజేసేటిభక్తుడగ కోరికలుసమకూర్చు రామరామా॥ శ్రీ
77 సీతోడవనభూములా విహరింపనేను లక్ష్మణుడగానూ
ప్రీతితో యల్లపుడునూనినుగొల్చుభక్తుడను రామరామా॥ శ్రీ
78 సీతోడపరుశోకములానాడుటకు నేనుభూపుత్రిగానూ
ఖ్యాతిగానినుగొల్చేటి భక్తుండకడతేర్చు రామరామా॥ శ్రీ
79 దోశిలోగ్రియుభక్తులా మిటునిన్నుగాచియుంటిమియుక్తులా
యేసంశయాంబుగలదూ మమ్ముబ్రోవవేమిశ్రీరామరామా॥ శ్రీ
80 మునురామదాసునిన్నూ గొనియాడ ఘనముగావరములొసగీ
పనులెల్లచక్కజేసి బ్రోచినాప్రభుడవో రామరామా॥ శ్రీ
81 అలవిభీషణుడునిన్నూ మదినమ్మి యాదరించుమానగనూ
కలకాలముండునటులా పట్నంబుగట్టితివి రామరామా॥ శ్రీ
82 ధరనీదుభక్తులకునూ మునునీవెదారిజూపినతండ్రివీ
స్మరణజేసేటిభక్తుడానను బ్రోవు స్వేచ్ఛతో రామరామా॥ శ్రీ
83 భూములిమ్మనియంటినా నిన్నునే భూషణములిమ్మంటినా
కామితార్థములొసగియూమమ్ముబ్రోవుకరుణతో రామరామా
84 స్థిరవరములిమ్మంటినా నిన్నునేపురములిమ్మనియంటినా
సరగూనానన్నునీదూదరి జేర్చుచాలు శ్రీరామరామా॥ శ్రీ
85 భక్తుడిటువేడుచుండా నీకింతభారమాయన బ్రోవనూ
భక్తవరులా బ్రోచెటిబిరుదునూ పాలించు రామరామా॥ శ్రీ
86 ప్రీతితోనావార్తనూ మాతల్లిశీతమ్మయైనగానీ
సీతోను జెప్పదా యెంటిక నేమిసేతు శ్రీరామరామా॥ శ్రీ

87 అనుదినమునీతోడనూవిహరించుఅనుజుడగు లక్ష్మణుడునూ
వినిపించడాయెనీకూనాజాడవిశదముగ రామరామా॥ శ్రీ
88 వేమారకనువెప్పుడూ నినుగొల్చువీరహనుమంతుడైన
నా మొరలువిని తెల్పడే పలుమారునీతోను రామరామా॥ శ్రీ
89 యింతకఠినముబూనినా భక్తులూయెటులతాళ్లుదురయ్యా
పంతమేలనుమాపయూబ్రోచుటకు భారమా రామరామా॥
90 ధరనీమశతకమెప్పుడూ యాచంద్రతారార్కమై వెలంగా
పరిపూర్ణభావమూతో భక్తులకుఫలమొసగు రామరామా॥ శ్రీ
91 నాహృదయపూర్వకముగా శతకంబునీకంకితముగనిడితీ
నీహృదయపూర్వకము గాదయజూడునికనన్ను రామరామా॥
92 వృద్ధయాసంబాయగా నినువేడుటర్థమనుచుతోచెగా
నిర్దయాబూని నావేంయికనిన్ను నేమందు॥ శ్రీ॥
93 యింతకఠినుడవనుచునూ ముందేనీఅంతుదెలసితెనాకునూ
సుంతైననీనామమూనుడువనూసున్న శ్రీ రామరామా॥ శ్రీ
94 పాపపూజన్మమందూ నన్నేలబడవేశినావుముందూ
కోపమొచ్చినవిడువన్నూనన్నేలుకొనుము శ్రీ రామరామా॥ శ్రీ
95 నీదర్శనంబునాకూ మహాత్మ్యానిజముగానివ్వకున్నా
యేదినిఫలమనుచునూ నగదరూ యెల్లరును రామరామా॥ శ్రీ
96 నీవైదైవంబనుచునూనమ్మితినినికనిన్నునమ్మరాదూ
నీవైదైవమువైతెనూకనుపడవ నిజముగా రామరామా॥ శ్రీ
97 శరణాగతారక్షకూడను బిరుదుచేతెలగట్టినావూ
ధరనుహేళింతునాకూ లేకున్నదర్శనము రామరామా॥ శ్రీ

98 సంతసించితి నేటికీ నాహృదయమంత యానందమొందె
శాంతియగు నీదర్శనం స్వప్నమునగంటి శ్రీరామరామా॥ శ్రీ

99 పిలచి తేపలికినావూ పలుమారుతలపులాకందినావూ
నిలచితిని నీభక్తిలోనన్నిటికి నీవె శ్రీ రామరామా॥ శ్రీ

100 గోరంతదీపమెలుగా చీకటీకోనంత వెలుతురాయే
పారిపోయెనుదురితముల్ నీపాదభక్తిచే రామరామా॥ శ్రీ

101 భక్తిరసముప్పొంగగా నీపైనిబహుగానుమనసునిల్పి
శక్తికొలదిగ వ్రాసితీ నేను యీశతకంబు రామరామా॥ శ్రీ

102 పరికింపశతకమంతా భక్తిరసపిండవుత్పత్తియూనూ
నేర్పుతో వ్రాసినానూ లోపములనేర శ్రీ రామరామా॥ శ్రీ

103 సకలపండిత కవిజనాసుజనార్య సభికులకునెల్లమందే
ప్రకటితంబుగనిడియెదా దండములు పదివేలు రామరామా॥

104 తప్పులొప్పులు మెరుగనూ నవియన్నితగదిద్దరయ్యమీరూ
వొప్పునుచు మదికిదోచినటునేను వ్రాసితిని రామరామా॥ శ్రీ

105 యీశతకమును చదివినా వినినవూ యింపుతో వ్రాసినానూ
వాశిగామోక్షపదవీ సమకూరివర్ధిల్లు రామరామా॥ శ్రీ

106 భక్తిపరులీపాటనూ మదినిల్పిపరగధ్యానించినానూ
ముక్తికీ త్రోవజూపాయిదియేను మూలంబు రామరామా॥ శ్రీ

107 యేకధ్యాన్నముతోడనూ యీపాటయేప్రొద్దుధ్యాన్నించినా
ప్రాకటంబుగ శ్రీహరీ సర్వమును ఫలమొసగు రామరామా॥

108 ధరనుగుంటూరుజిల్లా వినుకొండతాలూకలోనుండెడీ
వరనడీ గడ్డపురమూనందు నీవాసుండు రామరామా॥ శ్రీ

109 వసుధవల్లుట్లగోత్రా బోడెపూడివంశాన్వయా సోముడౌ
వాశిగల వెంకయార్యునకు నేనువరసుతుడ రామరామా॥

110 సుకవినామంబుమఱియూ వెంకటాసుబ్బరాట్కవివరుండా
జోకతో విరచించితీ శతకంబు జోహారు రామరామా॥ శ్రీ

111 నీకంకితముగ వ్రాశీశతకంబు నీకుసమర్పించితీ
జోకతో మంగళంబూ గొనుమిదే జోహారు రామరామా॥ శ్రీ

గద్య- ఇయ్యాది గుంటూరుజిల్లా వినుకొండతాలూకా నడిగడ్డగ్రామ
శ్రీరామచంద్ర కరుణాకటాక్ష వీక్షణాలబ్ధసంపన్న పదపద్య
కవితాధురీణ సంగీతనిపుణ, వల్లుట్ల గోత్రపవిత్ర
బోడెపూడి వంశ పయఃపారావారా రాకాసుధా
కర వెంకయాఖ్య ప్రియసుత వెంకట
సుబ్బయ్య సుకవి ప్రణీతంబైన
శ్రీ రా మ రా మ శ త క ము.
సర్వము సంపూర్ణము

శ్రీ శ్రీ శ్రీ శ్రీ శ్రీ



కీర్తన—పడువ వెళ్ళిపోవుచున్నదీ (అను మాదిరి)

1 రామునీభజింపుజీవమా । తడవేలపరంధామునీ సేవింపుజీవ
మా । సదాపిళీతా రామునీభజింపుజీవమా ! రామునీ భ
జింపునీవు । వేమరకా రేయిపగలు కామక్రోధములను
ముల్లెగట్టియేకచిత్తమునా॥ రామునీ॥

2 పంతమూలానాడబోకుమా । జీవామనీచపనులనీవుసేయ
బోకుమా। పంతమూలానాడకుండు। అంతరాత్మనేడుచుం
డు। స్వాంతమందుశ్రీహరియనుచింతనీవుమరువకుండుమా॥ రా॥

3 పరధనంబులగోరబోకుమా । జీవామపరాతారలరతి గూ
డబోకుమా । పరధనంబులగోరబోకు । పరతారలగూడ
బోకు దురితములూదొలగి ఓదప దొరుకును యిహాపర
మునీకు॥ రాము నీ॥

4 నీచపనులుసేయబోకుమా । జీవామనీవూ నీచులజతగూ
డబోకుమా । నీచపనులుసేయబోకు నీచులజతగూడబో
కు। దాసోహామనుచుహరిని దోసిలొగ్గివేడుచుండుమా॥ రా॥

5 దొంగపనులుసేయబోకుమా । జీవామనీవూ దొంగలజత
గూడబోకుమా । దొంగపనులుసేయబోకు । దొంగలజ
త గూడబోకు । నంగనాశివనితలనూతొంగితొంగిచూడ
బోకు ॥ రామునీ॥

6 గొప్పకోట్టులందుదిరుగకూ జీవామనీవూ । తప్పసాక్ష్యము
లను బల్కకూ । గొప్పకోట్లులందుదిరిగి । తప్పసాక్ష్యము
లను బల్కి మొప్పనయమదూతలచే । తిప్పలనూ జెంద
బోకూ ॥ రాముని ॥

7 శంకలెల్లదీరువినగదే । ఆరామునేడా పంకజముఖాలూబాయు
గనగదే । పొంకమూగా బోడెపూడి వెంకటా సుబ్బా
టకవికి । శంకలెల్లాదీర్చ బ్రోచు పంకజాక్షునేడుచుండూ
॥రాముని॥

ఇట్లువరకవి,

బోడెపూడి వెంకటసుబ్బయ్య.

ఇూ రామరామశతకము


సమాప్తము

13070

ఓమ్.

శ్రీరస్తు.

శ్రీపరబ్రహ్మణేనమః



శ్రీ

రామరామ శతకము.

ఇత్యాది

గుంటూరుజిల్లా వినుకొండతాలూకా నడిగడ్డ

గ్రామనివాసులగు, మ. రా. శ్రీ.

బోడెపూడి వెంకయ్య చౌదరిగారి ప్రియతనూభవుండగు

వెంకటసుబ్బయ్య

సుకవిచే రచియింపఁబడి,

నరసరావుపేట

రాజ్యరమా ముద్రాక్షరశాలయందు,

ముద్రింపఁబడియె.